http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 20 ఆగస్టు 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




# రోడ్కెక్కుతున్న రైతులు

- విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారు
- రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ డిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు
- వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలు

హైదరాబాద్

రాష్ట్రం ప్రస్తుతం యూరియా సంక్షోభంలో చిక్కుకుంది. విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారని, వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ, ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు డిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఉండగా, రాష్ట్రంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్రం నుంచి ప్రతినిధి వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన యూరియా కేటాయింపులను తీసుకు రావడంలో విఫలమయ్యారని, రైతుల బాధలు పట్టించుకోవడం లేదని విమర్శలకు దిగుతున్నారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తూ యూరియా నిల్వలను ఏవిధంగా ఉపయోగించుకోవాలని విషయాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణరావుతో కలిసి కలెక్టర్లతో హుటాహుటిన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాలని ప్రభుత్వం చెబుతోంది. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. - మిగతా 3లో



## అమెరికా సుంకాల ప్రభావం.. రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

- టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు–ఆభరణాల రంగాలకు కష్టాలు
- ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్ఎంఈలకూ ఇబ్బందులే
- ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు

### రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల

# నేతలంతా కలిసి రావాలి

- ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి
- ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది
- రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు
- తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి



హైదరాబాద్


దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో - మిగతా 3లో



### మతం ఆధారంగా రిజర్వేషన్లకు

# బీజేపీ వ్యతిరేకం

- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా జరగడం లేదు
- ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు



## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

- 15–49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం
- నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019–21 నివేదికలో వెల్లడి

# సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల స్వాధీనం

- 12 లక్షలకుపైగా మొబైల్స్ బ్లాక్
- 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్
- సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (అమో) కార్యకలాపాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షలో అధికారుల వెల్లడి
- ఆ సొమ్మును త్వరగా బాధితులకు అందేలా రూల్స్ ను సులభతరం చేయాలని ఆదేశం
- మహిళలు, చిన్నారులు లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన కేంద్ర మంత్రి




హైదరాబాద్

సైబర్ మోసాలపై స్థానిక భాషల్లో విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరిన బండి సంజయ్‌సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (అమో) కార్యకలాపాలను - మిగతా 3లో



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- ఇండియా కూటమి తరపున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ




## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారు.
- రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారు.

# అమెరికా సుంకాల ప్రభావం..
# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

**న్యూఢిల్లీ :** అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పైనే ప్రధానంగా ఆధారపడిన భారత వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 3 లక్షలదాకా ఉద్యోగాలు రిస్క్‌లో పడవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం.

.దేశంలో పెద్ద ఎత్తున ఉండే డిమాండ్, అమెరికాయేతర దేశాలకు భారీగా జరుగుతున్న ఎగుమతుల వల్ల సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని కొందరు చెప్తున్నా.. మెజారిటీ విశ్లేషకులు మాత్రం కీలక రంగాలు కుదేలేనన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన విడిభాగాల తయారీ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లు ఒడిదొడుకులకు గురి కావచ్చంటున్నారు. ఔషధ రంగం వంటి ఒకట్రెండు ఇండస్ట్రీలపై టారిఫ్‌ల ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చంటూనే.. చివరకు ఐటీ సేవలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా ప్రభావితం కావచ్చని చెప్తుండటం ఆందోళనల్ని రేకెత్తిస్తున్నది. కొత్త కొలువుల్లేవ్.. పాత పనులుండవ్ భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల ఎగుమతుల్లో మెజారిటీ వాటా అమెరికాదే. అందుకే ఆ దేశం టారిఫ్‌లు ఇప్పుడు ఈ



రంగాల్లో ప్రకంపనల్ని పుట్టిస్తున్నాయి. పెరిగే సుంకాల భారం.. అమెరికాలో భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల వస్తూత్పత్తుల ధరల్ని పెంచగలవు. ఇదే జరిగితే మార్కెట్‌లో అమ్మకాలు పడిపోతాయి. ప్రత్యామ్నాయంగా అమెరికన్లు ఇతర దేశాల నుంచి వస్తున్న వస్త్ర, రత్నాలు-ఆభరణాల వైపు చూసే వీలున్నది. దీంతో క్షీణించే ఎగుమతులు.. ఉత్పత్తి తగ్గుదలకు దారితీస్తే అంతిమంగా వ్యయ నియంత్రణ, ఉద్యోగుల తొలగింపులు, నష్టాల్లో ఉన్న సంస్థల మూసివేతలే ఉంటాయని ఆయా రంగాల నిపుణులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సుంకాలు ఇలాగే కొనసాగితే దేశీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 2 నుంచి 3 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డట్టేనని అంచనా వేస్తున్నారు. ఇక ఉన్న ఉద్యోగాలనే తీసేసే కంపెనీలు.. కొత్తగా నియామకాలకు ఎందుకు వెళ్తాయని కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో ఉద్యోగావకాశాలూ సన్నగిల్లుతాయని పలువురు పేర్కొంటున్నారు. తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో లాజిస్టిక్ వర్కర్లు, షాప్-ఫ్లోర్ వర్కర్లు, సేల్స్ సిబ్బందికి ఇబ్బందులేనన్న అంచనాలున్నాయి. టెక్స్‌టైల్స్, ఆటో కంపోనెంట్స్, వ్యవసాయ, రత్నాలు-ఆభరణాల రంగాలు అమెరికా సుంకాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే వీలున్నది. టారిఫ్‌లు 6 నెలలు ఇలాగే ఉంటే అత్యధికంగా జీవనోపాధినిస్తున్న వస్త్ర పరిశ్రమల్లో లక్ష ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నది. సూరత్, ముంబై సీప్జ్ వంటి రత్నాల హబ్‌ల్లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులు రిస్క్‌ను ఎదుర్కొంటారు. ఎలక్ట్రానిక్స్, రత్నాలు-ఆభరణాలు, టెక్స్‌టైల్స్, వాహన విడిభాగాలు, తోలు, పాదరక్షలు, రొయ్యలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు అమెరికా టారిఫ్‌లతో ప్రభావితం అవుతాయి. ఇప్పటికే ఆయా రంగాల్లోని కంపెనీలు వ్యయ నియంత్రణ చేయడం, కొత్త నియామకాల ప్రక్రియను ఆపేస్తున్నాయి.

## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

**న్యూ డిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఔఈఉఙా-5) 2019?21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవి ధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

**అనీమియా అంటే ఏంటీ..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట




వేయొచ్చని చెబుతున్నారు.

**అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..**

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ః12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనే అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచుగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనూ రక్తహీనతను తగ్గించొచ్చు, బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అలాగే, రక్తంలో హెమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా స్థాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

## 40 అంతస్తుల భవనమంత పొడవైన రాకెట్ నిర్మిస్తున్నాం..
# వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపారన్నారు. ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను



పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు 40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం %+ూూ-7=% ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత %+ూూ%-7 (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

## 'నేను మారాను.. మీరే ఏం మారలేదు'.. నవ్వులు పూయించిన జెలెన్‌స్కీ-ట్రంప్

వైట్‌హౌజ్ వేదికగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన శాంతి చర్చలలో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి. జెలెన్‌స్కీ సూట్ అద్భుతంగా ఉందంటూ అమెరికా మీడియా ప్రతినిధులు పేర్కొనగా.. తాను అదే చెప్పానంటూ ట్రంప్ అనడంతో నవ్వులు విరబూశాయి. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు సోమవారం ఒవెల్ ఆఫీస్‌లో ట్రంప్-జెలెన్‌స్కీ, ఈయూ దేశాధినేతల మధ్య జరిగిన తాజా భేటీ పూర్తిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. అధ్యక్షులు ఇద్దరూ యుద్ధం ముగింపు ప్రయత్నాలపై సానుకూల ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో.. "ఈ సూట్‌లో మీరు అద్భుతంగా కనిపిస్తున్నారు. బాగున్నారు" అని గతంలో జెలెన్‌స్కీని విమర్శించిన బ్రియాన్ గ్లెన్ ప్రశంసలు కురిపించడం విశేషం. ట్రంప్ వెంటనే జోక్యం చేసుకొని.. గతంలో మీపై మాటలతో దాడి చేసింది కూడా ఈ విలేకరేనని చెప్పారు. "అవును నాకు గుర్తుంది" అని జెలెన్‌స్కీ బదులిచ్చారు. ఆ వెంటనే 'మీరు అదే సూట్‌లో ఉన్నారు. నేను



మాత్రం మార్చుకున్నాను' అని గ్లెన్‌ను ఉద్దేశిస్తూ జెలెస్కీ చెప్పడంతో ట్రంప్‌తో పాటు అక్కడ ఉన్నవారంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్‌జెలెన్‌స్కీలు వైట్‌హౌస్‌లో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమావేశం వాడీవేడిగా జరగడంతో అప్పుడు జెలెన్‌స్కీ వేసుకున్న డ్రెస్‌పై అమెరికా అధ్యక్షుడు సహా అక్కడి మీడియా విమర్శలు గుప్పించింది. టీ షర్టుతోనే వైట్‌హౌస్‌లో అధికారిక భేటీలో పాల్గొనడం విమర్శలకు కారణమైంది. ఆక్రమంలో కన్జర్వేటివ్ రిపోర్టర్ బ్రియాన్ గ్లెన్.. "మీరెందుకు సూట్ వేసుకోలేదు? దేశంలోనే అత్యున్నత కార్యాలయాన్ని మీరు గౌరవించడం లేదని అనేకమంది అమెరికన్లు అనుకుంటున్నారు. అసలు మీకు సొంత సూట్ ఉందా?" అని జెలెన్‌స్కీని నేరుగా ప్రశ్నించారు. దానికి జెలెన్‌స్కీ బదులిస్తూ.. యుద్ధం ముగిసిన తర్వాత సూట్ వేసుకుంటానని వివరించారు. ఇక.. తాజా భేటీలో.. జెలెన్‌స్కీ భార్య ఒలెనా జెలెన్‌స్కా రాసిన ఓ లేఖను ట్రంప్‌కు బహుకరించారు. "ఇది నా సతీమణి, ఉక్రెయిన్ ప్రథమ మహిళ రాసిన లేఖ. కానీ, ఇది మీకు కాదు.. మీ భార్య కోసం" అనడంతో అక్కడ నవ్వులు విరబూశాయి. రాజకీయాల్లోకి రాకముందు జెలెన్‌స్కీ సినిమాలు, స్టేజ్ షోల్లో నటించేవారు. అలాగే.. ఒలెనా ఒక రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి



**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరనేదానిపై ఊహాగానాలకు ఇండియా కూటమి తెర దించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి(79) పేరును ఖరారు చేసింది. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ ప్రకటన చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. వ్యవసాయం కుటుంబంలో జన్మించారీయన. ఉస్మానియా యూనివర్సిటీలో(1971లో) చదివారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2007 జనవరి 12న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నాలుగున్నరేళ్లు సుప్రీం కోర్టులో పని చేశారు. నల్లధనం కేసులపై కేంద్ర ప్రభుత్వ అలసత్వాన్ని విమర్శిస్తూ, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే.. సాల్వా జుడుమ్ (మావోయిస్టులపై చర్యల కోసం గిరిజన యువకులను నియమించడం) చట్టవిరుద్ధమని తీర్పు ఇచ్చారు. 2011 జూలై 8న సుప్రీం కోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశారు. రిటైర్డ్ అయ్యాక.. గోవాకు మొట్టమొదటి లోకాయుక్త చైర్మన్‌గా పని చేశారు. 2024 డిసెంబర్‌లో హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ %ు% మీడియేషన్ సెంటర్ శాశ్వత ట్రస్టీగా బాధ్యతలు చేపట్టారు. ఎన్డీయే కూటమి తరఫున బీజేపీకి చెందిన రాధాకృష్ణన్ పేరు ఖరారైన సంగతి తెలిసిందే. అయితే.. ఇండియా కూటమి తరఫున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ నెలకొంది. తెరపైకి తమిళనాడుకు చెందిన ఇద్దరి పేర్లతో(ఓ రాజకీయ నేత, ఓ పొలిటీషియన్) పాటు గాంధీ మనవడు తుషార్ గాంధీ పేర్లు కూడా వచ్చాయి. చివరకు ఆ ఉత్కంఠకు తెర దించుతూ న్యాయకోవిదుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఖరారు చేసింది. ఈ నెల 21వ తేదీన ఆయన నామినేషన్ వేయనున్నారు.

**గట్టి పోటీ.. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి పేరు ఖరారు**
**జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రొఫైల్..**

1946, జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. హైదరాబాద్‌లో చదువుకుని.. ఉస్మానియా వర్సిటీ నుంచి న్యాయ విద్య పూర్తి చేశారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి చాంబర్‌లో జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు(హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988, ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ ప్రభుత్వ న్యాయవాది(1988%-%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%-%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1993 జనవరి 8న ఉస్మానియా విశ్వవిద్యాలయం లీగల్ అడ్వైజర్, స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. 1995, మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005, డిసెంబర్ 5న ప్రధాన న్యాయమూర్తిగా గౌహతి హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2007, జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011, జూలై 8న పదవీ విరమణ పొందారు.ం

## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

**దిల్లీ:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్థాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని.. భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయ్యిందని..ఎన్డీఏ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు

## భారత్-చైనా సంబంధాల్లో మరో మలుపు..
## ఎరువుల సరఫరాకు చైనా ఓకే


**న్యూఢిల్లీ:** భారత్- చైనా సంబంధాలు ఉద్రిక్తతల దశ నుంచి సాధారణ స్థాయికి క్రమంగా చేరుకుంటున్నాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాంగ్ యి తమ దేశం భారత్‌కు అవసరమైన ఎరువులు, అరుదైన భూ



ఖనిజాలు, టన్నెల్ బోరింగ్ యంత్రాలు (టీబీఎం) సరఫరాను తిరిగి ప్రారంభిస్తుందని హామీ ఇచ్చారు. గత నెలలో జైశంకర్ తన చైనా పర్యటనలో.. యూరియా, అరుదైన భూ ఖనిజాలు, టీబీఎం సరఫరాల అంశాన్ని చైనా మంత్రి వాంగ్ యి దగ్గర ప్రస్తావించారు. దీనికి ఇప్పుడు చైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. కాగా తైవాన్ విషయంలో భారత వైఖరిలో ఎటువంటి మార్పు లేదని విదేశాంగ మంత్రి జైశంకర్ చైనా ప్రతినిధి ఎదుట స్పష్టం చేశారు. చైనా ఏడాదిగా భారత దిగుమతులపై బ్రేక్ వేసింది. అయితే ఇప్పుడు తాజాగా చైనా తమ దేశపు ఎరువులు, టీబీఎం, అరుదైన భూ ఖనిజాలను సరఫరా చేయడానికి అంగీకరించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయడానికి ఉదాహరణగా నిలిచింది. ఇకపై చైనా దాదాపు 30 శాతం ఎరువులను భారతదేశానికి సరఫరా చేయనుంది. అలాగే అరుదైన భూ ఖనిజాలను పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి టన్నెల్ బోరింగ్ యంత్రాలను సరఫరా చేయనుంది. జైశంకర్-వాంగ్ సమావేశంలో సరిహద్దులకు సంబంధించిన చర్చలేవీ జరగలేదు. దీనిపై ఎన్‌ఎస్‌ఏ అజిత్ దోవల్ చర్చించనున్నారని సమాచారం. వీరి భేటీ ప్రధానంగా 3488 కి.మీ వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసీ)పై బలగాల తీవ్రతను తగ్గించడంపై దృష్టి పెట్టనుంది. లడఖ్‌లో సరిహద్దు ఘర్షణ,పెట్రోలింగ్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత్- చైనా సైన్య బలగాలు ఇప్పటికీ సరిహద్దుల్లో మోహరించి ఉన్నాయి.

# ప్రజాజీవితంలో రేడియో పాత్ర!

రేడియో అనేది మానవ సమాజ చరిత్రలో ఒక విప్లవాత్మక మాధ్యమం. మాట, సంగీతం, వార్త, జ్ఞానం, సంస్కృతి – ఇవన్నీ కేవలం ఒక చిన్న పరికరం ద్వారా కోట్లాది ప్రజలకు చేరవేయగల శక్తి రేడియోకే ఉంది. టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ మీడియా విస్తరించినప్పటికీ, రేడియో ప్రత్యేక స్థానం కోల్పోలేదు. అందుకే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న జాతీయ రేడియో దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు రేడియో ప్రయాణాన్ని, ప్రాధాన్యతను, భవిష్యత్తు అవసరాలను మనం గుర్తు చేసుకునే రోజు. రేడియో ఆవిష్కరణకు మూలం 19వ శతాబ్దంలో శాస్త్రీయ పరిశోధనలకే చెందుతుంది. 1895లో ఇటలీకి చెందిన గుల్గెల్మో మార్కోని విజయవంతంగా రేడియో తరంగాలను ప్రయోగించి ప్రపంచ వ్యాప్తంగా కొత్త యుగాన్ని తెరిపించాడు. ఆయనకే "రేడియో పితామహుడు" అనే బిరుదు లభించింది. మొదట సైనిక సమాచార మార్పిడికే ఉపయోగించిన ఈ సాంకేతికత క్రమంగా ప్రజా మాధ్యమంగా పరిణామం చెందింది. 1901లో అట్లాంటిక్ మహాసముద్రం దాటి రేడియో సంకేతాలు ప్రసారం కావడం చరిత్రలో ఒక అద్భుత ఘట్టం. భారతదేశంలో రేడియో ప్రయాణం 1923లో ప్రైవేట్‌గా బాంబేలో ప్రారంభమై, 1927లో బాంబే, కలకత్తాలలో రెగ్యులర్ ప్రసారాలు మొదలయ్యాయి. ఆ తరువాత 1936 జూన్ 8న అధికారికంగా "ఆల్ ఇండియా రేడియో" ఆవిర్భవించింది. 1957లో దీనికి "ఆకాశవాణి" అనే పేరు పెట్టబడింది. నేడు ఆకాశవాణి ప్రపంచంలోనే అతిపెద్ద రేడియో నెట్వర్క్‌లలో ఒకటిగా 470కి పైగా కేంద్రాల ద్వారా 23 భాషల్లో, 146 మాండలికాల్లో ప్రతిరోజూ కోట్లాది శ్రోతలను చేరుకుంటోంది. సుమారు 99.20 శాతం భారత జనాభా రేడియో పరిధిలో ఉందనేది గణాంకాలు చెబుతున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో రేడియో పాత్ర అపారమైనది. 1940లలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీలో స్థాపించిన "ఆజాద్ హింద్ రేడియో" ద్వారా దేశభక్తి సందేశాలు ప్రసారం అయ్యాయి. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల ప్రసంగాలు రేడియో ద్వారా ప్రజలకు చేరడం ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కూడా రేడియో మార్గదర్శక శక్తిగా పనిచేసింది. వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ ప్రచారాలు, విద్యా అవగాహన కార్యక్రమాలు, జాతీయ ఏకతా



స్ఫూర్తిని పెంచే సంగీత, నాటక, సాంస్కృతిక ప్రసారాలు ప్రజల జీవితాన్ని ప్రభావితం చేశాయి. గ్రామీణ భారత దేశానికి రేడియో ఒక అద్భుత సహాయకుడు. విద్యుత్ లేకున్నా బ్యాటరీల ద్వారా రేడియో వినవచ్చు. చదవలేని వారికి కూడా విని జ్ఞానం పొందే మార్గం ఇది. రైతులు పంటలపై సలహాలు, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరల సమాచారం రేడియో ద్వారానే పొందేవారు. విపత్తు పరిస్థితుల్లోనూ రేడియోనే అత్యంత నమ్మదగిన సమాచార వనరుగా నిలుస్తుంది. 2004 సునామీ సమయంలో, 2018 కేరళ వరదల్లో రేడియోనే కోట్ల మందికి ప్రాణాధారంగా నిలిచింది.ఆధునిక కాలంలో రేడియో రూపు మార్చుకున్నప్పటికీ ప్రభావాన్ని కోల్పోలేదు. 1999 తర్వాత ఎఫ్.ఎమ్. రేడియో ప్రవేశించడంతో నగరాలలో యువతకు ఇది ప్రధాన వినోద మాధ్యమమైంది. నేడు మొబైల్ ఫోన్లలో, ఇంటర్నెట్ యాప్‌లలో, ఉపగ్రహ రేడియో రూపంలో రేడియో చేరువైంది. 2025 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 బిలియన్లకు పైగా ప్రజలు రేడియో వింటున్నారు. ఇది రేడియో శాశ్వతతకు సాక్ష్యం. జాతీయ రేడియో దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉద్దేశ్యం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడమే కాదు. రేడియో అనేది ఇంకా సజీవంగా, ప్రజల జీవితాల్లో కీలకంగా ఉందని తెలియజేయడమే. ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది – సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, రేడియో ఒక మానవీయమైన, సులభమైన, అందరికీ అందుబాటులో ఉన్న మాధ్యమమని. అందువల్ల ఆగస్టు 20న జరుపుకునే జాతీయ రేడియో దినోత్సవం రేడియో వారసత్వాన్ని స్మరించుకోవడమే కాక, డిజిటల్ భవిష్యత్తులో దాని పాత్రను మరింత బలంగా చర్చించే రోజు కూడా. గతాన్ని గౌరవిస్తూ, వర్తమానాన్ని ఆస్వాదిస్తూ, భవిష్యత్తును సాంకేతికంగా మరింత బలోపేతం చేస్తూ రేడియో నిరంతరం జ్ఞానం, వినోదం, అవగాహనను అందిస్తూ మానవ సమాజానికి మార్గదర్శకంగా కొనసాగుతూనే ఉంటుంది.

# దోమకాటు ప్రజారోగ్యానికి చేటు

దోమలు చాలా చిన్నవి. కీటకాల జాతికి చెందిన దోమలు 3 నుంచి 10 మిమీ వరకు పొడవు కలిగిన ఉంటాయి. చిన్నవే కదా అని చిన్న చూపు చూస్తే కాటు వేసి చేటు తెచ్చి పెడతాయి. దోమ కాటు వల్ల ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రాణాంతక వ్యాధులు కలుగుతున్నాయి. దేమలు పెరగడానికి అనువైన వాతారణం భారత్‌లో ఉండడంతో దోమ కాటు వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతున్నది. ముఖ్యంగా, వానాకాలంలో నీరు నిలువ ఉండడం, పచ్చదనం పెరగడంతో దోమల సంఖ్య పెరగడానికి అనువైన వాతావరణం తోడవడంతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులు సోకడం జరుగుతోంది. పేదరికం, పరిసరాల అపరిశుభ్రత, నిరక్షరాస్యత, అవగాహన లేమి కారణంగా దోమ కాటు సమస్య భారత ప్రజలకు ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా అవతరిస్తున్నది. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతుందనే వాస్తవాన్ని బ్రిటీష్ మెడికల్ ఆఫీసర్ డా: రొనాల్డ్ రోస్ అనే శాస్త్రవేత్త 20 ఆగష్టు 1897 రోజు ప్రపంచానికి తెలిపినందున, దాని ప్రాధాన్యానికి గుర్తుగా ప్రతి ఏట 20 ఆగష్టు రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ దోమల దినం" లేదా "వరల్డ్ మస్క్విటో డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఇండియన్ మెడికల్ సర్వీసు ద్వారా సికింద్రాబాదు రెజిమెంట్‌లో వైద్య సేవలు అందిస్తూ, రోనాల్డ రోస్ చేసిన పరిశోధనల్లో దోమల జీవిత చక్రం, దోమ కాటు సంబంధ ప్రయోగాల నిర్వహించి మలేరియా వ్యాధికి కారణం దోమ కాటు మాత్రమే అని రుజువు చేయడం, ప్రపంచానికి 20 ఆగష్టు 1897 రోజున ప్రకటించడం, 1902లో నోబెల్ బహుమతి సహితం పొందడం జరిగింది. దోమల బెడద లేకుండా చూసుకోవడం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, రోగులకు వైద్య సేవలు విస్తరించడం, జాగ్రత్తలు సూచించడం లాంటి విషయాలను ప్రచారం చేయడానికి ప్రపంచ దోమల దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. నివాస పరిసరాల్లో నీటిని నిలువ ఉండకుండా చూసుకోవడం, నిలువ ఉన్న నీటి పాత్రలపై మూతలు పట్టడం, మురికి కాలువల్లో నీటిని ప్రవహించే విధంగా జాగ్రత్త పడడం, నిలువ ఉన్న నీటిలో దోమల గుడ్లను తినగలిగే అంబూచియా లాంటి చేపలు వేయడం, దోమనాశక పెస్టిసైడ్స్ పిచికారి చేయడం,



దోమలను తరమడానికి పొగ యంత్రాలను వినియోగించడం, ఇంటిలో దోమ తెరలను వాడడం, దోమలను తరిమే రిపెలెంట్స్‌ను వాడడం, శరీరాన్ని పూర్తిగా వస్త్రాలతో కప్పుకునే విధంగా బట్టలు వేసుకోవడం, రోగ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించడా లాంటి ప్రచారాలను కలిగించడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. దోమ కాటు సమస్య పట్టణాలు, పల్లెల్లో సహితం కనిపిస్తున్నది. దోమలు 3,500 ఉపజాతులుగా మానవాళి ఆరోగ్యాలను హరించే ప్రయత్నాలను చేస్తున్నాయి. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఎల్లోరా ఫివర్, జీకా వైరస్, ఎన్‌సిఫిలైటిస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు ప్రధానమైన ప్రాణాంతక వ్యాధులు పలు రకాల వ్యాధులు కలుగుతాయి. దోమ కాటు వల్ల సోకుతున్న వ్యాధుల రోగ లక్షణాలుగా తల నొప్పి, శరీర నొప్పులు, కీళ్ల వాపులు, కీళ్ల నొప్పులు, చర్మ దురద, వాంతులు, తీవ్ర చలి జ్వరాలు, చెమట పట్టడం, అలసట, నీరసం, నాడీ సంబంధ లక్షణాలు కలుగుతాయి. 'మస్క్విటో' అనబడే స్పానిష్ పదానికి "లిటిల్ ఫ్లై (చిన్న ఈగ)" అని అర్థం. తన ఆహారంగా మానవ రక్తాన్ని పీల్చుకునే దోమలు పలు రకాల వ్యాధులను కలిగిస్తున్నాయి. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం మలేరియా కేసులు 11 పేద దేశాల్లోనే కనిపిస్తున్నాయి. దోమ కాటు వల్ల మిలియన్ల ప్రజలు రోగాలతో బాధ పడడంతో పాటు అనేకులు మరణించడం కూడా గమనిస్తున్నాం. దోమలను మన దరికి రాకుండా చూసుకోవడం, వ్యక్తిగత–పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమల వ్యాప్తి పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవగాహనను పెంచుకోవడం, ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం, దోమలు పెరగకుండా నిరోధించే చర్యలు చేపట్టడంలో సఫలం అయితే దోమ కాటు వ్యాధి రహిత ప్రపంచం సుసాధ్యం అవుతుంది.

## అతి పెద్ద భూతల జంతువు ఏనుగు

ఇంద్రుడి వాహనంగా ఐరావతమనే ఏనుగు ఉండడం మనకు తెలుసు. గణేషుడి శిరస్సు కూడా గజ రాజుదే. నేటికీ పలు దేవాలయాల్లో ఏనుగులను దేవుళ్ల ఊరేగింపుల్లో వినియోగించడం జరుగుతున్నది. గజ రాజును చూస్తేనే ఏదో తెలియని ప్రశాంతత అనుభవంలోకి వస్తుంది. గజము, హస్తి, కరేణువు, దంతి, మాతంగం, కుంజరం, వారణం, సింధువు అనబడే పలు పేర్లు కూడా ఉన్నాయి. ఆకారంలో పెద్దది, ప్రజాదరణ కలిగినది, ప్రశాంతతను ప్రసాదించేది, నిదానంగా మనుగడ సాగించేది, భూతలంపై ఆకారంలో అతి పెద్దది అయిన ఏనుగు కూడా నేడు మనుగడ సాధించడం ఒక సవాళుగా మారింది. ఏనుగులు గుంపులు గుంపులుగా నివసిస్తాయి. రోజులో అధిక సమయం విశ్రాంతి తీసుకునే ఏనుగులను అధిక ఆహారం తినే జంతువుగానే కాకుండా ఎక్కువ పేడను వేస్తూ ఎరువును అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒర రోజు దాదాపు 600 పౌండ్ల ఆహారం తిరగలిగానో ఏనుగులు రోజుకు 250 పౌండ్ల పేడను వేస్తాయి. ప్రతి రోజు 200 లీటర్ల వరకు నీటిని తాగుతుంది. ఏనుగుల మనుగడను ప్రధాన అవరోధంగా మానవుడు నిలవడం విచారకరం. టూరిజం, వినోదం, దేవాలయాల్లో సేవల రూపంలో ఏనుగుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నాడు నవ్య నరుడు. ప్రతి ఏట అక్రమ వేట రూపంలో వేల ఏనుగులను చంపడం కొనసాగుతున్నది. వీరప్పన్ లాంటి సమూహాలు అక్రమ వేటతో ఏనుగులను చంపి వాటి దంతాలను చీకటి బజారులో అధిన ధనానికి అమ్మడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40,000 నుంచి 50,000 వరకు ఏనుగుల జనాభా ఉన్నట్లు అంచనా. ఏనుగులు మూడు జాతులుగా కనిపిస్తున్నాయి. ఆఫ్రికన్ సవన్న, ఆఫ్రికన్ ఫారెస్ట్, ఏసియన్ అను మూడు రకాల ఏనుగులు ఉన్నాయి. ఏనుగుల ఆవాసమైన అడవులను నరికి వేయడం, ఆహార వనరుల కోసం పోరాటం, రాజకీయ అస్థిరత, అక్రమ వేట, సాదు జంతువులుగా వాచి స్వేచ్ఛను హరించడం, మానవుడు – ఏనుగు మధ్య సంఘర్షణ లాఒమటి కారణాలతో గజరాజుల జనాభా క్రమంగా తరుగుతోంది. క్రమంగా ఏనుగుల జనాభా తగ్గుతూ అంతరించే జంతువుల జాబితాలోకి చేరనున్న గజరాజులను కాపాడుకోవడం మన కనీస కర్తవ్యమని నినదించడానికి ప్రతి ఏట 12 ఆగష్టు రోజున "ప్రపంచ ఏనుగు దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఏనుగులు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే జంతువులుగా సామాన్య ప్రజలకు అవగాహన ఏర్పరచడంతో పాటు వాచి రక్షణకు ఏనుగుల అభయారణ్యాలను నిర్వహించడం తక్షణ అవసరంగా తీసుకోవాలి. ప్రపంచ ఏసియన్ జాతి ఏనుగుల జనాభా 60 శాతం (దాదాపు 27,000) వరకు భారత్‌లోనే ఉన్నాయి.

## చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** చరిత్రను సజీవంగా నిలిపేది,నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో అండ్ వీడియో గ్రఫి అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1837 లో డాగ్యురోటైప్ ప్రక్రియను కనుగొన్న జ్ఞాపకార్థంగా నేడు ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ప్రపంచం లోనే ఫోటోగ్రఫీ వైవిధ్యమైన కళగా నిలుస్తోందని అన్నారు. అనంతరం ఎన్టిపిసి కి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, జర్నలిస్టు కంది నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. కంది నాగరాజు గత 20 సంవత్సరాల నుండి ఫోటోగ్రాఫర్ గా, జర్నలిస్టుగా సేవలందిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతి నిధులకు తెలియజేస్తూ సమస్యల పరిష్కారంలో నాగరాజు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, సమత గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల, సమతా సైనిక దళ్ నాయకు లు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, జనగామ రాజన్న తదితరులు పాల్గొన్నారు

## యూరియా కొరతపై నిరసన తెలిపిన ఎంపీ వంశీకృష్ణకు అభినందనలు

**జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

**జగిత్యాల :** తెలంగాణకు న్యాయంగా కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మల్లించడంతో రాష్ట్రంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనిపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నిరసన తెలుపడాన్ని రైతులతో పాటు జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి అభినందించారు. మంగళవారం కిషన్ రెడ్డి జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమంటూ పార్లమెంట్ లో వాయిదా తీర్మానం ఇవ్వడమే కాకుండా పార్లమెంట్ ముందు ఎంపీ వంశీకృష్ణ నిరసన తెలుపడంరైతాంగం పట్ల అయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.యూరియా కోసం రైతులు పడుతు న్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రానికి తగినంత యూరియాను అందించాలని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని రైతుల కోసం పార్లమెంట్ లో బీజేపీ ప్రభుత్వాన్ని నీలదీసిన ఎంపీ వంశీకృష్ణ ను రైతులు అభినందిస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువకుడైనా ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ని ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇది నామ్ కే వాస్తే ప్రభుత్వం

**హైదరాబాద్ :** గత పది రోజులుగా ఏ వార్త పత్రికల్లో చూసినా ముఖ్యమంత్రి సమీక్షా నిర్వహించారని, జిల్లా ఇంచార్జ్ మంత్రులు పరిశీలిస్తున్నారు అని,అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపితే ఏం జరుగుతుంది అనే దానికి నిదర్శనం నిన్న రామంతాపూర్ లో ఆరుగురు మృతి చెందిన సంఘటన ఈ ప్రభుత్వం నామ్ కే వాస్తే నా, కాంకే వస్తే నా అని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. విద్యుత్ ఘాతానికి రామంతపూర్ లో ఆరుగురు మృతిచెందిన సంఘటనకు నిరసనగా రామంతపూర్ బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందులో బిఆర్ఎస్ ఉప్పల్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడా లేదా అనే దానికి నిదర్శనం రామంతపూర్ బందు. ఈ బందులో రాజకీయ పార్టీలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. కాంకే వాస్తవ ఐదు లక్షలు కేటాయిస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## ప్రజారోగ్య పరిరక్షణే లయన్స్ క్లబ్ లక్ష్యం

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**

**కోరుట్ల :** ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాయుతంగా ముందుకె ళు న్నామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. ఉచిత మోతె బిందు శస్త్రచికిత్సలు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల లో మెరుగైన సేవా సంకల్పంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలోని రెడ్డి సంఘ భవనం నిర్వహించారు.ఈ శిబిరంలో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 22 మందికి మోతె బిందు సమస్యతో బాధపడుతున్న వారిగా గుర్తించి, ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా తరలించారు. ప్రతీ ఒక్కరికి రూ. 20వేల ఎల్ ఓసీ సర్జరీలు కోరుట్ల లయన్స్ క్లబ్ తరపున ఉచితంగా చేయించారు. శస్త్ర చికిత్స అనంతరం ఈ నెల 21న తిరిగి చిన్న మెట్‌పల్లి కి భద్రతగా తీసుకురానున్నట్లు క్లబ్ అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ క్లబ్ నాయకులు గుంటుక సురేష్ బాబు, అజయేంధర్ రావు, ఉషాకిరణ్, కుందారపు మహేంధర్, కేజీ క్రిష్ణ, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, రాంనారాయణ,ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం, అవసరమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ నిరంతరంగా కృషి చేస్తోందని లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి తెలిపారు.

## వారం క్రితం పెళ్లి... అంతలోనే

**మెదక్ :** అయిదు రోజుల క్రితమే ఆ కుటుంబసభ్యులంతా వైభవంగా తమ ఇంటి బిడ్డ వివాహం జరిపించారు. కాళ్లు కడిగి కన్యాదానం చేసిన తల్లిదండ్రులు బాధ్యత నెరవేరిందని సంతోషించారు. సోదరి మెట్టినింట సంతోషంగా ఉండాలని సోదరుడు మనస్ఫూర్తిగా కోరుకున్నాడు. కుటుంబ సభ్యులంతా ఇంకా వివాహ మహోత్సవ సంబరంలోనే ఉన్నారు.. కానీ అంతలోనే పెను విషాదం వాళ్ల సంతోషాన్ని చిదిమేసింది. పెళ్లిబాజాలు మోగిన ఆ ఇంట్లో చావు డప్పు వినాల్సి వచ్చింది. మొక్కజొన్న చేనును అడవి పందుల బారి నుంచి కాపాడుకునేందుకు యత్నించిన తండ్రీకొడుకు ఇద్దరూ తనువు చాలించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్?గ్రామంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.బిడ్డను ఒక అయ్య చేతిలో పెట్టి అప్పగింతల కార్యక్రమాన్ని ఇటీవలే పూర్తిచేసిన ఇంట్లో ఇద్దరి అంత్యక్రియలు చేయాల్సి రావడంతో బంధువులంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్? గ్రామానికి చెందిన మూర్తి గజేందర్?రెడ్డి ?పద్మ దంపతులకు ఇద్దరు సంతానం.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు.మా ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యం. అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నాం. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది పేద కుటుంబానికి భరోసా, భవిష్యత్తుకు ఆర్థిక బలం. పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడంలో ఇది కీలకం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డూ మంజూరు చేయలేదని విమర్శిస్తూ, అర్హులు ఎన్నో ఏళ్లు ఎదురుచూసినా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతోందని తెలిపారు. మా పాలనలో ఎవరూ ఆకలితో ఉండరని, ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేరుస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఊర్కొండ మండలానికి 163 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, 1619 పాత రేషన్ కార్డుల్లో ఆడిషన్స్ పూర్తయ్యాయని వివరించారు.ఇప్పటికే గుడియన్ పల్లి, మాదారం గ్రామాలకు 12 లక్షల నిధులతో అంగన్వాడి భవనాలు మంజూరు కావడం జరిగిందని చెప్పారు. కొల్లాపూర్ సభ అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండ మండలంలోని ప్రతి గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై ప్రైవేట్ సర్వే చేయించాలని ఆదేశించారని గుర్తుచేశారు.మండల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధ్యాప నిఖిల్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ నాయక్, ఆర్డీవో ఎమ్మార్వో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన. కానుగుల కుమ్మరి బిక్షమయ్య హైదరాబాద్ లోని తన నివాసంలో ఆకస్మికంగా మరణించడం జరిగింది స్థానిక మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం 3000 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,3000 శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రమేష్, రాజు, కృష్ణ, పద్మ పాండు, పద్మ శివ, కడమోని యాదయ్య, నవీన్, కడమోని ఆంజనేయులు, కటికే శ్రీను వారి కుటుంబ సభ్యులు కానుగుల వెంకటేష్, కానుగుల శ్రీను, కానుగుల రవి,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మ వారి దీవెనలు పట్టణ ప్రజల పై ఉండాలి

**కాంగ్రెస్ నాయకులు యాట నరసింహ గూడూరు శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అనంతరం బోనాల సందర్భంగా గుడి దగ్గర మైక్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి నిర్వాహకులకు 15000 రూపాయలు కుల పెద్దలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురుగల్ల లక్ష్మయ్య మంకీ శ్రీను గురిగాళ్ల చంద్రయ్య కళ్ళ పుల్లయ్య ముత్తి అంజయ్య మంకి వెంకటేష్ మంకీ మహేష్ సిద్ధిగారి వెంకటేష్ సిద్ది గారి సురేష్ ముత్తి శ్రీరాములు ఊరడి రమేష్ కోప్పు కుమార్ తుప్పరి మల్లేష్ సిద్ది గారి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు యూరియా అందుబాటులో ఉండాలి

**వ్యవసాయ శాఖ అధికారితో మాట్లాడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలంలోని రైతులకు యూరి యా కొరత రాకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారిని గీత ను ఆదేశించారు. మాడ్గుల మండలంలో యురుయా కొరత ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి గీతతో మాట్లాడి తక్షణమే మండలంలోని పి ఏ సి ఎస్,రైతు అగ్రో సెంటర్లకు యూరియా సరఫరా చేయరని ఆదేశించారు. మండలంలో అత్యధికంగా పత్తి,వరి సాగు చేసినట్లు తెలిపారు. మండలం కేంద్రాల్లో యూరియా తక్కువగా అందించారని తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలోనీ చలి చీమల కృష్ణమ్మ భర్త లక్ష్మయ్య, నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతోవారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌నీ సంప్రదించగా వెంటనే స్పందించి ట్రస్ట్ నుండి ఇంటి నిర్మాణానికి ఇసుకను ఇప్పించడం జరిగింది గతంలో నిర్మాణానికి సిమెంట్ కూడా ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య, కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మ రమేష్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు వెంకటయ్య, రవికుమార్, కుమార్, వెంకటేష్ యాదవ్, శ్రీశైలం, దేవేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటాం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో ని గట్టుకులపల్లి గ్రామానికి చెందిన ఏదుల వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డితో కలిసి మృతదేహానికి పూలమాల వేసి ఇవాళ అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల మరణించిన పల్లపు చిన్న అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 3,00 0 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రేణు రెడ్డి, విన్నాల డేవిడ్, వెంకటాపూర్ సర్పంచ్ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, శెట్టి రాజశేఖర్, మట్ట అంజయ్య, కాకి కృష్ణ, జక్కుల మల్లయ్య, శ్రీధర్ రెడ్డి, దేశముని రాములు, బొడ్డే కిషన్, శ్యామల రాహుల్, కోళ్ల సురేష్, రాజేందర్ శ్రీధర్, రామచంద్రి, పరమేష్, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## పి ఎచ్ సి ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి ఎచ్ సి లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికుల సమాచారంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనికీ నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని విచారించి, అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి జిల్లా అధికారి డి ఎం ఎచ్ ఓ వెంకటేశ్వర్ రావుతో మాట్లాడి వెంటనే విధులకు హాజరుకాని వారికి తక్షణమే మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**సింగల్ విండో చైర్మన్ జూపల్లి కృష్ణారావు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన కడారి జంగమ్మ ఇటీవల అనా రోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు స్థానిక నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం జంగమ్మ కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్య నీ పరామర్శించిన మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేశని యాదయ్య నిన్న సాయంత్రం వ్యవసాయ పొలంలో పాము కాటుకు గురయ్యాడు. పాము కాటుకు భయపడకుండా ధైర్యంతో పామును చంపి, వెంట పామును తీసుకొచ్చి గ్రామంలో డాక్టర్లకు చూపించాడు.ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక డాక్టర్లు నిన్న రాత్రి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రికి పంపారు. ఈ మేరకు హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో కేశని యాదయ్యను సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ్మా రెడ్డి పరామర్శించారు.యదయ్యతో మాట్లాడి పాము కాటు సంఘటన విషయం తెలుసుకున్నారు. పాముకాటు జరిగినప్పుడుభయపడకుండా ఉన్న యాదయ్య ధైర్యం గొప్పదని అన్నారు. అందుబాటులో ఉన్న డాక్టర్లను యాదయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు.ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయం ఏమీ లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్లు తెలిపినట్లు తెలియజేశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరినట్లు తెలిపారు. పాముకాటుకు గురైన వ్యక్తి భయపడకుండా ధైర్యంగా ఉండడం చాలా ముఖ్యమని అన్నారు.రైతులు వ్యవసాయ పొలాలలో పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలనిసూచించారు.కడ్తాల్ మండల కేంద్రంలో పాముకాటు విరుగుడు మందు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన ఏర్పాట్లు చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు తండ్రి మీసాల మల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.గ్రామ బీఆర్ఎస్ నాయకులతో విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ లో మార్గదర్శి విద్యార్థుల హవా.



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** హైదరాబాద్ లో యమ గుచ్చి కరాటే సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన ఇండో - నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ -2025 పోటీల్లో స్థానిక 5ఇంక్లైన్ లో గల మార్గదర్శి విద్యా విహార్ స్కూల్ విద్యార్థులు పల్లేర్ల సాక్షిత్ కుమార్, రౌతురోహన్ ఎలకపల్లి ఇషాన్ పసునూటి.అయాన్ష్,అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు దాదాపు 2800 మంది విద్యార్థులు పాలొగొన్న ఈ పోటీల్లో అసమాన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు నిర్వాహకులు ట్రోఫీ తో పాటు సర్టిఫికెట్ బహుకరించారు.విద్యార్థులను మరియు కరాటే శిక్షకుడు పసునూటి.చందును ప్రిన్సిపాల్ లక్కాకుల రవి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు పోషకులు అభినందిచారు.

## బొగ్గు పెన్షన్ దారుల భారీ ప్రదర్శన ను జయప్రదం చేయండి.

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్.**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంచాలని, సి.పి.ఆర్.ఎం.ఎస్ స్కీం లో మార్పులు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ మైన్స్ పెన్షన్ -1998 స్కీం సవరించి కరువు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని, కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికల్ స్కీం లో మార్పులు చేసి అధికారులకు, ఉద్యోగులకు ఒకే రీతిన వైద్య సదుపాయం కల్పించాలని ఇతర సమస్యల పరిష్కారం కొరకు 15 సెప్టెంబర్ 2025 న కోల్ కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టాలని సోమవారం రాత్రి ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పి కే సింగ్ రాథోర్ జూమ్ మీటింగ్ లో నిర్ణయం చేసినారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ మీటింగ్ లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పాల్గొని ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపామని ఆయన అన్నారు. కనుక సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఇట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.



# సిపిఎస్ రద్దు కోసం మహా ధర్నా సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ లో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి

**పి ఆర్ టి యు టీఎస్ డిమాండ్**



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** ఉద్యోగ ఉపాధ్యాయుల కు ఆశని పాతంగా మారిన సిపిఎస్ ను రద్దు చేసి, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని పి ఆర్ టి యు టి ఎస్ డిమాండ్ చేసింది. పి ఆర్ టి యు టి యస్ మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ లో జరిగే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ను పి ఆర్ టి యు టి ఎస్ మహమ్మదాబాద్ అధ్యక్షు లు బీజం భీంరెడ్డి,ప్రధాన కార్య దర్శి పుట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహమ్మాదాబాద్ బాలుర, బాలికల పాఠశాలల్లో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్య దర్శి పుట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సి పి ఎస్ అంతం పి ఆర్ టి యు పంతం అని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశని పాతంగా మారిన సీపీ ఎస్ ను సమూలంగా రూపుమాపటానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినా పి ఆర్ టి యు టి ఎస్ పూ నుకుందని దానిలో భాగంగానే సెప్టెంబర్ 1 సోమవారం నాడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ లో తలపెట్టిన ధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏం సురేందర్ రెడ్డి, పి ఆర్ టి యు సీనియర్ నాయకులు టి. రవీందర్ రెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే పాండురంగారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నీలకంటప్ప, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ రాము తిరుపతిరెడ్డి, పాండు, పి డి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు గీత, జిల్లా కార్య వర్గ సభ్యులు హనుమంతు, విష్ణు, మండల అసోసియేట్ అద్యక్షులు బి నరసింహులు, మండల కార్యవర్గ సభ్యులు బసయ్య, మంజుల పి ఆర్ టి యు టి ఎస్ సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో తహసీల్దార్,తో పాటు సర్వేయర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు మండల తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. రైతు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేసినందుకు, బాధితుడి అమ్మమ్మ పేరుపై ఉన్న భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయడానికి, కొన్ని కరెక్షన్స్ కొరకు తహసీల్దార్ లలిత, సర్వేయర్ కోట రవి ఫిర్యాదు దారుడి నుంచి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేసినట్లు హైదరాబాద్ ఏసిపి శ్రీధర్ పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు నుండి గత నెల 29న తహసీల్దార్ లలిత రూ. 50 వేలు తీసుకున్నట్లు, మరో 50,000 డిమాండ్ చేయడం, అదే విధంగా సర్వేయర్ కోట రవి రూ 50,వేలు డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఆమనగల్ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో తహసీల్దార్, సర్వేయర్ లంచం తీసుకున్నట్లు రుజువు కావడంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## సహకార సంఘంలో రైతులకు అందుబాటులో యూరియా

**– సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**




**అగ్నిధార న్యూస్ మంథని :**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని లో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం సాయంత్రం పిఎసిఎస్ మంథనిలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడు తూ...యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడు కోవాలని కోరారు.

# తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర

**మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కలకలలాడాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని,గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. తెలంగాణ బోనాల పండగకి 600 సంవత్సరాల చరిత్ర ఉందని తెలిపారు. దేవాలయం దగ్గర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు 5,000 రూల ఆలయ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, మంకీ శ్రీను, శ్రీరాములు,కంద నర్సింహ, జంగయ్య,మంకీ మహేష్,ముస్లి మహేష్, చంద్రయ్య సిద్దిగారి వెంకటేష్,సిద్దిగారి సురేష్, ప్రశాంత్,రాము నాగార్జున కరుణాకర్ శ్రీశైలం పుల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత


**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టిపనపల్లి గ్రామంలో ఏదుల వెంకటయ్య మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మరియు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు మరియు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఇటీవల చనిపోయిన పల్లపు చిన్న అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మేక శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రేణు రెడ్డి, విన్నాల దేవిడ్, వెంకటాపూర్ సర్పంచ్ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, శెట్టి రాజశేఖర్, మట్ట అంజయ్య, కాకి కృష్ణ, జక్కుల మల్లయ్య, శ్రీధర్ రెడ్డి, దేశముని రాములు, బొడ్డే కిషన్, శ్యామల రాహుల్, కోళ్ల సురేష్, రాజేందర్ శ్రీధర్, రామచంద్రి, పరమేష్, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## బలవీర హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి

**– శ్రావణమాసంలో నిత్య పూజలు**



**అగ్నిధార న్యూస్ మంథని :**మంథని మున్సిపల్ పరిధిలోని బోయినపేట గ్రామంలోని శ్రీబలవీర హనుమాన్ దేవాలయం శ్రావణ మాసంలో భక్తుల సంఘర్షణతో పండుగ వాతావరణం నెలకింది. ఈ ప్రాంతంలో ఎంతో మహిమాన్వితంగా కలిగిన శ్రీబలవీర హనుమాన్ దేవాలయానికి శ్రావణమాసంలోనే నాలుగు శనివారాలు 4 మంగళవారాల్లో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జాతరలా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.బలవీర హనుమాన్ ప్రాముఖ్యత ఎంతో ప్రాచుర్యం పొందింది. మంథనికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బోయిన్ పేట గ్రామంలో స్వయంభుగా వెలసిన ఆంజనేయ స్వామి భక్తులపాలిట కొంగుబంగారంగా భక్తులు ఎంత విశ్వాసంతో దర్శించుకుంటారు.అనంతరం శ్రీ కాళికామాతను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతారు. శ్రావణ శనివారం రోజున ఈ ఆలయంలో ఎక్కహం 24 గంటల పాటు ప్రజల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.మంథని ప్రాంతంలో ఉండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ బలవీర హనుమాన్ ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** కుటుంబ యజమాని (పోషణ కోసం ఆదాయం సంపాదించే వ్యక్తి) ఏదైనా సందర్భంలో మరణిస్తే కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ లబ్ధి పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) ద్వారా 20,000 ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే ఈ పథకం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేక కుటుంబ పెద్దని కోల్పోయిన నిరుపేదలు సహాయం పొంద లేకపోతున్నారని, వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం రోజున రామగుండం తహాశీల్దార్ శ్రీ పాద ఈశ్వర్ కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా మద్దెల దినేష్, గడప శ్రీకాంత్ గార్లు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజంత కష్టపడినా తినడానికి తిండి లేక,కట్టుకోవడానికి బట్ట లేక,నివాసానికి సరైన ఇల్లు లేక ఇబ్బంది పడుతూ శ్రమని నమ్ముకుని బ్రతుకులీడుస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని అలాంటి కుటుంబంలో కుటుంబ పోషణకై ఆరుగాలం కష్టపడుతున్న కుటుంబ పెద్ద ఏదైనా అనుకోని ప్రమాదంలో మరణిస్తే వారికి బాసటగా (ఎన్ ఎఫ్ బి ఎస్) జాతీయ కుటుంబ లబ్ధి పథకం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చి అందుకోవటానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం గురించి చాలామందికి తెలియకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మండలాల పరిధిలోని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సరిగా అమలుకాని తరుణంలో 100 రోజుల పని దినాలలో కేవలం 40,50 రోజులు మాత్రమే పని దొరుకుతుందని, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ, విష రసాయనాల వినియోగంతో కూలి పని చేసుకొనే వారికి పని దొరక్క వారి జీవన విధానం దుర్భరమవుతుందని ఆయన అన్నారు. గ్రామీణ పట్టణ బీద కుటుంబాలు సరైన పని దొరక్క పోషణకు సరిపడే ఆదాయం లేక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమయంలో పని చేస్తున్న కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం మరింత సంక్షోభంలో పడుతుందని ఆయన అన్నారు. గత కొన్నేళ్లుగా ఈ పథకం అనుకొన్న టార్గెట్ చేరక అవగాహన లేక నిరాదరణకు గురై అమలు బలహీనంగా మారిందని, కొద్ది మంది సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు బాధిత కుటుంబాలకు ఈ పథకం అమలు చేయాలని మొదటి నుండి కోరుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికీ చాలా మంది సామాజిక కార్యకర్తలకు, ప్రజా సంఘాలకు, దళిత, ఆదివాసీ సంఘాలకు ప్రజా పక్ష రాజకీయ పార్టీలకు కూడా ఈ జాతీయ కుటుంబ లబ్ధి పథకం గురించి సమాచారం లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్.ఎఫ్.బి.ఎస్ కింద అందించే సహాయం మొత్తాన్ని రూ. 10,000/- నుండి రూ. 20,000/- కు పెంచిందని ఆయన పేర్కొన్నారు.(ఇది 12.04.2017 నుండి అమలులోకి వచ్చింది, జీ ఓ. ఎమ్ ఎస్ .25, తేదీ. 12.04.2017). ప్రస్తుతం ఈ పథకానికి అవసరమైన మొత్తం నిధిని కేంద్ర ప్రభుత్వమే అందిస్తున్న ఈ విషయాన్ని పలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కలిగిస్తూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సహకరించాలని, జిల్లాలో మరియు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిన్న చితకా పనులు చేసుకుని జీవించే వారు ఎక్కువ శాతం ఉన్నారని, దురదృష్టశాత్తు వల్ల ఇంటి పెద్ద కోల్పోయి కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బులు లేని కుటుంబాలను ఎన్నో చవి చూశామని కావున అలాంటి వారి కోసం ఉన్న జాతీయ కుటుంబ లబ్ది పథకం అర్హులైన వారికి అవగాహన కల్పించకుంటే ఆ పథకం ఉండి లేనట్టే అని ఆయన అన్నారు. కనుక నిరుపేదల కోసం ఈ పథకాన్ని ప్రచారంలోకి తీసుకరావాలని మీ సమక్షంలో ఈ వినతిపత్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తహసీల్దార్ గారు సానుకూలంగా స్పందించి అర్హులైన వారికి కచ్చితంగా పథకం అమలు చేస్తామని పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల కిరణ్



**అగ్నిధార న్యూస్ మంథని :**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకుల కిరణ్ పటేల్ ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు.మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా విశేష సేవలు అందించి సంఘ సంక్షేమం కోసం కృషి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారు.ఆకుల కిరణ్ నియామకం పట్ల పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, రామగుండం నియోజకవర్గం బాద్యుడు అమెరిశెట్టి రామస్వామి పటేల్, మంథని నియోజకవర్గం బాద్యుడు మచ్చ కుర్తి చంద్ర మౌళి పటేల్, కార్యదర్శి బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్ కరీంనగర్ నగర్ నాయకులు జిల్లా అధ్యక్షలు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్, కార్యదర్శి ధమారా కొండా సంతోష్, ముప్పిడి సునీల్ పటేల్ మంచిర్యాల, గాదె సత్యనారాయణ పటేల్ చెన్నూర్, అర్నె సమ్మయ్య పటేల్, పున్నం చెంద్ పటేల్, మంథని టౌన్ అధ్యక్షుడు కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వారసులకు కారుణ్య ఉద్యోగాలు ఇవ్వండి

### సింగరేణి సి అండ్ ఎం డి కి వినతి



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికుల వారసులకు కారుణ్య ఉద్యోగాలు ఇవ్వాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి కార్మికులకు లాభాలు ప్రకటించి 40శాతం బోనస్ చెల్లించాలని నూతన గనులు ప్రారంభించాలని,మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జి ఎల్ బి కే ఎస్ గౌరవ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య, ఐఎఫ్టి యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జి.అనురాధ ఉన్నారు.

# జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం**




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"** మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు.ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మనముందుంచుతుందని అన్నారు. ఒకే ఫ్రేమ్లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్షాప్లు నిర్వహించి, వారికి ఫొటోగ్రఫీ లో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భముగా గుర్తుచేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )చంద్రశేఖర్ ,టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్ ,టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్ ,టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్,జనరల్ సెక్రిటర్ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాత్రికేయులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సేవలు ఎల్లప్పుడూ చిరస్మరణీయం



**అగ్ని ధారా న్యూస్ :శంకరపట్నం ఆగష్టు/19** శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన ఫోటోగ్రాఫర్ల దినోత్సవం లో భాగంగా ఎస్సై శేఖర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ తరాలు మారిన నాటి గుర్తులను యాది చేసేదే ఫోటో అని ఆ ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని కేశవపట్నం ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం మండల ఫోటో వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షులు చౌడమల్ల సంపత్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. తరాలు మారిన ఫోటోలు నాటి తరాలను గుర్తు చేస్తాయన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్లు తీసే ప్రతి ఫోటో నాటి స్మృతులను నేటి వరకు అద్దం పట్టినట్టు ఫోటోలను తీయడం ఫోటోగ్రాఫర్ల ప్రతిభకు, మెలకువలకు దాసోహం అయిపోయే కస్టమర్లు ఉన్నారని, ఫోటో అంటే తరతరాలు మారిన స్మృతులను నేటికీ అద్దం పట్టే విధంగా చిత్రీకరించే ఫోటో వీడియో గ్రాఫర్ల సేవలు వెలకట్టలేనివని ఫోటో వీడియో గ్రాఫర్ల సేవలను ఎస్ఐ శేఖర్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపత్, ప్రధాన కార్యదర్శి బొంగోని కుమార్ గౌడ్, కోశాధికారి మొలుగూరి రమేష్,సలహాదారుడు గాజుల స్వామి, ప్రచార కార్యదర్శి అజీమ్, బొజ్జ చందు, పేర్ల మేకల కుమార్, వెంకటేష్, సుద్దాల కుమార్, మాచర్ల కుమార్, జింక కుమార్, మండల ఆటో యూనియన్ అధ్యక్షులు సుంకర కిషోర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి లో ఘనంగా బోనాల పండుగ.



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం బోనాల (పోచమ్మ పండగ) పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రతి శ్రావణమాసంలో మఖ కార్తె ప్రారంభం అయిన తర్వాత ప్రతి మంగళ, శుక్రవారాలలో బోనాలు సమర్పిస్తారు.మొదటి బోనమును దేవాలయ వంశంపార పర్య ధర్మకర్తలు చుక్క సత్యం కుటుంబ సభ్యులు మొదట సర్కార్ బోనం ను పోచమ్మ తల్లికి సమర్పిస్తారు. అనంతరం పట్టణ ప్రజలు పోచమ్మ తల్లిని దర్శించుకుంటారు. మహిళలు, చిన్నారులు ఉదయమే తల స్థానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి బోనం కుండకు పసుపు, కుంకుమ, వేపమండలతో అలంకరించి, నైవేద్యము వండి అలంకరించిన బోనం కుండలో పేట్టి తలపై పెట్టుకుని డప్పు వాయిద్యాల మధ్య కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లికి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలలను చల్లగా చూడాలని తల్లిని వేడుకున్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే నిరసన దీక్ష పేరిట బిజెపి నాయకుల కపట దీక్ష**

**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్. ఎస్.అన్వర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే నిరసన దీక్ష పేరిట బిజెపి నాయకుల కపట దీక్ష చేపట్టారని విమర్శించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే మెజారిటీ గ్రామాల్లో కోట్లాది రూపాయలతో మెజార్టీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది మీకు తెలియదా..?, తాసిల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం కోసం పాత భవనాన్ని తొలగిస్తున్న పనులు మీ కళ్ళకు కనబడటం లేదా..? అని ప్రశ్నించారు. కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుంచి పెంచికల్ పేట రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కొరకు నాలుగు కోట్లు కేటాయించగా టెండర్ పూర్తి అయింది.. వర్షాలు పడుతుండటంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతున్నది.. దీనిపై రాజకీయమా..? అని అన్నారు. రాజాపూర్ లోని మంగపేట బ్రిడ్జి నిర్మాణానికి మూడు కోట్ల ఐదు లక్షలు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. కమాన్ పూర్ పెద్ద మండలాన్ని మూడు ముక్కలు చేసింది ఎవరో మీకు తెలియదా..? తప్పు వారు చేస్తే మాపై నిందలా..! అని మండిపడ్డారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా ఉండి మండలాన్ని మూడు ముక్కలు చేసినప్పుడు బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు..? అని ప్రశ్నించారు. తనను కమాన్ పూర్ జడ్పిటిసి గా గెలిపిస్తే పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ అయ్యి కమాన్ పూర్ మండలాన్ని రాష్ట్రంలోనే మోడల్ మండలంగా చేస్తానని పుట్ట మధు చెప్పి తట్టడు మట్టి కూడా పోయలేదు కదా..? మరి ఇన్ని రోజులు మీ నోర్లు మూతపడ్డాయా..? అని ధ్వజమెత్తారు. త్వరలోనే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుంచి శ్రీపాద విగ్రహం వరకు రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టుతాం.. ఆ దిశగా మా నాయకుడు మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు చర్యలు చేపట్టాలని తెలిపారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండలాన్ని చిన్న భిన్నం చేసిన బిజెపి నాయకులు ఎందుకు నోరు మెదపలేదు.. బిజెపి, బీఆర్ఎస్ నాయకులు కుమ్మక్కయ్యారు కాబట్టే పదేళ్లు నోరు నిలపలేదా..? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కపట దీక్షలు మాని అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మాజీ కో ఆప్షన్ ఎండి. ముస్తాక్, కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, నవునూరి నర్సాగౌడ్, చాట్ల రాయమల్లు, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిఖిల మాట్లాడుతూ వర్షాకాలం ప్రజలు ఇండ్లల్లో పరిశుభ్రత ఉంచుకోవాలని ఆమె కోరారు. తాగే నీరు ఘోరవెచ్చగా పెట్టుకొని తాగడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. వర్షాకాలంలో జాగ్రత్తగా ఉంటే బాగుంటుందని మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు తెలిపాడం జరిగింది.

## బీజేపీ పార్టీలోకి చేరికలు

**- పలువురికి కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానం**

**- బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి.**



**అగ్నిధార న్యూస్ మంథని:** కాటారం మండల కేంద్రంలోని తమ నివాసంలో మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నుండి ఇద్దరు, బిఆర్ఎస్ నుండి ముగ్గురు కార్యకర్తలు నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులు అయి మీనాజీపేట మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో చల్ల నారాయణ రెడ్డి బీజేపీ కండువాలు కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ....**

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు, 66 మోస పూరిత హామీలు, 420వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు.మంథని ప్రాంత మంత్రి హైదరాబాద్ కే పరిమితం అయ్యారు. గ్రామ స్థాయి నుండి బీజేపీ బలోపేతం అవుతుందని స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలో విజయం సాధిస్తాం అని బీజేపీ పార్టీలో చేరిన వారికీ అండగా ఉంటాను అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి కాంతల దేవేందర్ రెడ్డి,మంకుర్తి సమ్మయ్య,బిఆర్ఎస్ పార్టీ నుండి పంతంగి రమేష్, మంకుర్తి స్వామి, రుద్రాక్ష రాయమల్లు బీజేపీ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాటారం మండలం ఇంచార్జి పిల్లల మర్రి సంపత్,మాజీ సర్పంచ్ రాజ్, డాక్టర్ రఫీ, కాటారం మండల్ అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, బండం మల్లారెడ్డి, శ్రీశైలం, బొంతల రవి, చీర్ల బాపురెడ్డి, లక్కు నాయక్, గోగు రాజేష్, కిషోర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కలెక్టర్తో భేటీ


**వినతి పత్రం సమర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి.**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీటి ఇబ్బందులపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి ఈరోజు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడుతో కలిసి వినతి పత్రం సమర్పించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ,జిల్లాకు కేటాయించిన 15 వేల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటి వరకు రైతులు 14,500 మెట్రిక్ టన్నులు వినియోగించుకున్నారని, ఇంకా 10 వేల మెట్రిక్ టన్నులు అత్యవసరంగా అవసరమని తెలిపారు. రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గద్వాలకు రావలసిన వాటాను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే జూరాల ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తు ఆలస్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వరదలు పెరిగితే గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. దాదాపు 4 కోట్ల రూపాయల అంచనాలు పంపినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆయన విమర్శించారు.ఇక సంగాల రిజర్వాయర్, తాటికుంట రిజర్వాయర్లలో నీటిని నింపే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. నెట్టెంపాడు ప్రాజెక్టు 99,100 ప్యాకేజీలను పూర్తి చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. "కెసిఆర్ నాయకత్వంలో రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటుతో రైతు రాజుగా బ్రతికాడు. కాని నేటి ప్రభుత్వం రైతులను బజారున పడేసింది" అని మాజీ మంత్రి విమర్శించారు.తక్షణమే యూరియా కొరత నివారణ, జూరాల గేట్ల మరమ్మత్తు, రిజర్వాయర్లలో నీటిని నింపకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర్ రావు, పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మోనేష్, పటేల్ జనార్దన్ రెడ్డి, గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు, వెంకటేశ్వర రెడ్డి, కురవ పల్లయ్య, డి.శేఖర్ నాయుడు, రాయపురం వీరేష్, జాంపల్లి భరత్ సింహారెడ్డి, ఎండీ.మాజ్, రజినీ బాబు, గొనుపాడు రాము, చాకలి శ్రీనివాసులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.








# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.





## ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?
## తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2 అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ ాజూం ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com